## నేటి నుండి గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణ



**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

ఈ రోజు నుండి ఈ నెల 10వ తేదీ వరకు గృహలక్ష్మీ పథకం దరఖాస్తులు స్వీకరిచండం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. సొంత ఇంటి స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేని వారికి ప్రభుత్వం ఇల్లు నిర్మించుకునేందుకు 3లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు గృహలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, పథకం అమలుకు మార్గదర్శకాలను జారీ చేసిందని తెలిపారు.

2 లో..

# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 7 ఆగష్టు 2023 8 పేజీలు

## కన్నెర్ర చేసిన....

# కండ్లకలక



- ▸▸ అంటువ్యాధిగా ఒకరిని మరొకరికి వ్యాప్తి
- ▸▸ విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న బ్యాక్టీరియా, వైరస్‌లు
- ▸▸ పాఠశాలలు, హాస్టళ్లలోని విద్యార్థులపై ఎక్కువ ప్రభావం
- ▸▸ ఆందోళన చెందుతున్న మండల ప్రజలు



*మంచిర్యాల ప్రభాతవార్త*

మానవునిలో కళ్లు, చెవులు, ముక్కు, నాలుక, చర్మం అని మనిషి శరీరం ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రి యాలో కలిసి మనసు అధీనంలో పని చేస్తుంటాయి. ఈ ఇంద్రియాలన్నీ బాహ్య ప్రపంచంతో అను బంధం కలిగి విష యాలను మను స్సుకు అంది స్తుంటాయి.

2 లో..

## ప్రజా యుద్ధ నౌక గద్దర్



2 లో..

- ప్రజా చైతన్య గళం, విప్లవ కెరటం నిష్క్రమించింది
- ఆయన మొదటి ఆల్బమ్ గద్దర్, అదే ఆయన పేరుగా మారింది

# కన్నుమూత

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

ప్రజా చైతన్య గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్(74) ఇకలేరు ఆదివారం మధ్యాహ్నం హైదరాబాదులోని అపోలో హాస్పిటలల్‌లో తుది శ్వాసను విడిచారు. ఆయన రాసిన పాటలు, కట్టిన బాణీలు, ఆయన పాడే విధానమే ప్రజా క్షేత్రంలో ప్రాచుర్యం పొందేలా చేశాయి. విప్లవ కవిగా ప్రజా సమస్యలపై ఆయన స్పందించిన తీరే ఆయన్ని ప్రజలకు దగ్గర చేసింది. గద్దర్ మెదక్ జిల్లాలోని తూప్రాన్ గ్రామంలో లచ్చమ్మ, శేషయ్యలకు 1949లో ఒక దళిత కుటుంబంలో జన్మించాడు. తల్లిదండ్రులు ఆయనకు పెట్టిన పేరు గుమ్మడి విట్టల్ రావు, విద్యాభ్యాసం నిజామాబాదు జిల్లా మహబూబ్ నగర్ కొనసాగింది. ఇంజనీరింగ్ విద్య హైదరాబద్‌లో జరిగింది.-ప్రజా క్షేత్రంలోకి ఎలా వెళ్లాడు... గద్దర్ అని పేరు ఎలా వచ్చింది....

1969 తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నాడు.తెలంగాణ భావ వ్యాప్తి కోసం ఆయన ఊరురా తిరిగి ప్రచారం చేశారు. దీని కొరకు ఆయన బుర్రకథ ఎంచుకున్నాడు. ఆయన ప్రదర్శనను చేసిన సినిమా దర్శకులు బి.నరిసింగరావు భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ప్రతి ఆదివారం ఆయన తన ప్రదర్శనలు ఇచ్చే వాడు. 1971లో బి.నరసింగరావు ప్రోత్సాహంతో మొదటి పాట "ఆపర రిక్షా" రాశాడు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది. ఆయన అసలు పేరు గుమ్మడి విట్టల్ రావు. కుటుంబ నియంత్రణ, పారిశుద్ధ్యం వంటి అనేక సామాజిక విషయాల గురించి ఆయన బుర్రకథలను తయారు చేసుకోని ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించేవాడు.

2 లో..

## రోడ్డు వేయండి.....

# మహాప్రభో

2 లో..

- గుట్టపైకి వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం కరువు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఇబ్బందుల్లో రైతులు



*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

రైతు దేశానికి వెన్నుముక అని గొప్పలు చెప్పుకునే దేశం. రైతు కష్టాల్లో ఉంటే కనీసం పట్టించుకునే ప్రజాప్రతినిధులు, అధికారులు లేరు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి వేలాది ఎకరాల్లో పంటపొలాలు నీట మునిగి రైతులు నష్టపోయారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రానికి చెందిన 70 మంది రైతుల పొలాలు గుట్టపై ఉన్నాయి.

## ప్రొ.జయశంకర్ చేసిన సేవలు మరువలేనివి

**జిల్లాఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్**



2లో...

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త తొలితరం ఉద్యమకారుడిగా ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని, ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషిచేశారని, ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరిచిపోలేమని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం రోజు జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో, పోలీసు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ ...

ఓవరాలు 2, లో..






# ప్రజా యుద్ధ నౌక గద్దర్ కన్నుమూత

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ప్రజా క్షేత్రంలో ప్రాచుర్యం పొందేలా చేశాయి. విప్లవ కవిగా ప్రజా సమస్య లపై ఆయన స్పందించిన తీరే ఆయన్ని ప్రజలకు దగ్గర చేసింది.

-గద్దర్ కుటుంబ నేపథ్యం.....

గద్దర్ మెదక్ జిల్లాలోని తూప్రాన్ గ్రామంలో లచ్చుమ్మ, శేషయ్యలకు 1949లో ఒక దళిత కుటుంబంలో జన్మించాడు. తల్లిదండ్రులు ఆయనకు పెట్టిన పేరు గుమ్మడి విట్టల్ రావు, విద్యాభ్యాసం నిజామాబాదు జిల్లా మహబూబ్ నగర్ కొనసాగింది. ఇంజనీరింగ్ విద్య హైదరాబద్‌లో జరిగింది.

-ప్రజా క్షేత్రంలోకి ఎలా వెళ్లాడు... గద్దర్ అని పేరు ఎలా వచ్చింది....

1969 తెలంగాణ ఉద్యమంలో గద్దర్ చురుగ్గా పాల్గొన్నాడు. తెలంగాణ భావ వ్యాప్తి కోసం ఆయన ఊరురా తిరిగి ప్రచారం చేశారు. దీని కొరకు ఆయన బుర్రకథ ఎంచుకున్నాడు. ఆయన ప్రదర్శనను చేసిన సినిమా దర్శకులు బి.నరిసింగరావు భగత్ సింగ్ జయంతి రోజున ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ప్రతి ఆదివారం ఆయన తన ప్రదర్శనలు ఇచ్చేవాడు. 1971లో బి.నరసింగరావు ప్రోత్సాహంతో మొదటి పాట "ఆపర రిక్షా" రాశాడు. ఆయన మొదటి ఆల్బం పేరు గద్దర్. ఇదే ఆయన పేరుగా స్థిరపడింది. ఆయన అసలు పేరు గుమ్మడి విట్టల్ రావు. కుటుంబ నియంత్రణ, పారిశుద్ధ్యం వంటి



అనేక సామాజిక విషయాల గురించి ఆయన బుర్రథలను తయారు చేసుకోని ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించేవాడు. ఆ తర్వాత అతను అనేక పాటలు రాశాడు. 1972లో పల్లెల్లో జరుగుతున్న ఆకృత్యాలను ఎదురించేందుకు జన నాట్య మండలి ఏర్పడింది. ఇది దళితులను మేల్కోలిపేందుకు వారిని చైతన్య పరిచేందుకు ఏర్పడింది తర్వాత కాలంలో ఆయన అందులో చేరాడు.

-గద్దర్ ఉద్యోగ జీవితం....

1975లో గద్దర్ బ్యాంక్ రిక్రూట్‌మెంట్ పరీక్షను రాశాడు. ఆయన కెనరా బ్యాంకులో క్లర్క్‌గా చేరాడు. తర్వాత అతను విమలను వివాహం చేసుకున్నాడు. వారికి ముగురు పిల్లలు, సూర్యడు, చంద్రుడు(2003లో అనారోగ్యంతో మరణించారు), వెన్నెల. మా భూమి సినిమాలో సాయుధ పోరాట యోధుడు యాదగిరి పాత్రలో నటించి యాదగిరి పాడిన బండెనక బండి కట్టి అనే పాటను ఆయనే పాడి ఆడాడు. 1984లో ఆయన క్లర్కు ఉద్యోగానికి రాజీనామా చేశాడు. 1985లో జన నాట్య మండలిలో చేరాడు. ఒగ్గు కథ, బుర్ర కథ, ఎల్లమ్మ కథల ద్వారా గ్రామీణ ప్రజల్లోకి వెళ్లాడు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, బీహార్ రాష్ట్రాల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చాడు. కింద గోచి ధోతి, పైన గొంగళి ధరించేవాడు. ఆయన పాడే పాటలకు ప్రజల్లో చైతన్యం కలిగిస్తుంటాయి. దళిత పేదలు అనుభవిస్తున్న కష్ట, నష్టాలను ఆయన బృందం కళ్లకు కట్టినట్టుగా పాటలు, నాటకాల రూపంలో తెలియజెప్పేవారు. ఆయన పాటలు వందలు, వేలు కాసెట్‌లుగా, సిడిలుగా రికార్డ్ అయ్యి అత్యధికంగా అమ్ముడుపోయిన సందర్భాలెన్నో. 1991లో జన నాట్య మండలి ఆధ్వర్యంలో గద్దర్ హైదరాబాద్‌లో నిజాం కాలేజి గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ భహిరంగ సభకు 2లక్షల మంది ప్రజలు హాజరయ్యారంటే ఆ రోజుల్లో ప్రజాక్షేత్రంలో ఆయన పాటకు ఉన్న విలువ అవగతం అవుతుంది. 1997లో ఆయన పై కాల్పులు జరిగాయి. ఆయన శరీరంలోకి అనేక బుల్లెట్లను మాత్రం డాక్టర్‌లు తొలగించలేదు. అది తొలగిస్తే ఆయన ప్రాణాలకే ప్రమాదమని వదిలేశారు. ఆయన ఒంట్లో బుల్లెట్ బాధిస్తున్నప్పటికి ప్రజా క్షేత్రంలో చివరి శ్వాస వరకు ప్రజల్లో చైతన్యాన్ని కలిగిస్తునే ఉన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన రాసిన పాటలు, ఆయన గలం అజరామరంగా నిలిచే ఉంటాయి.

# రోడ్డు వేయండి మహాప్రభో

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**మొదటి పేజి తరువాయి :** రైతు దేశానికి వెన్నుముక అని గొప్పలు చెప్పుకునే దేశం. రైతు కష్టాల్లో ఉంటే కనీసం పట్టించుకునే ప్రజాప్రతినిధులు, అధికారులు లేరు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి వేలాది ఎకరాల్లో పంటపొలాలు నీట మునిగి రైతులు నష్టపోయారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రానికి చెందిన 70 మంది రైతుల



పొలాలు గుట్టపై ఉన్నాయి. దాదాపుగా 500 ఎకరాల భూమిని నాలుగు ఐదుతరాల నుంచి రైతులు అక్కడే సాగు చేస్తున్నారు. కానీ సంవత్సరాల నుంచి ఎన్నో కష్టాలు వచ్చినా కన్నీళ్లతో గుట్టపైకి వెళ్లేందుకు వారి శ్రమనే నమ్ముకొనిగుట్టపై వ్యవసాయం చేసి మంచి పంటను తీస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కానీ గుట్టపైకి ఎక్కి వ్యవసాయం చేస్తే ఇలా ఉంటుంది. గుట్టపై ఎక్కడానికి సరైన రహదారి సౌకర్యం లేక ప్రజాప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరించడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. పంటలను పండించాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని చేసే పరిస్థితి అక్కడ ఏర్పడింది. ఉన్న తాత్కాలిక రహదారి ఘోరంగా మారింది. కానీ గుట్టపై ఉన్న భూమి మొత్తం నల్లటి మట్టితో మంచి పంటలను ఇచ్చే భూములుగా పేరుగాంచాయి. ఆ రహదారి మూడు కిలో మీటర్లు ఉంటుంది. ప్రయా ణంలో ఎడ్లబండి ఎక్కాలంటే వెనుక నుంచి నలుగురు తోస్తే గాని ఎక్కలేని రాళ్లు రప్పలు బండరాళ్లు ఉన్న ప్రాంతం. పంట చేతికొచ్చాక ఆ పంటను తీసుకొని వచ్చేటప్పుడు ఎడ్లబండిపై పత్తి ముల్లెలు కట్టుకు వస్తున్నప్పుడు వందలాది సంఖ్యలో ఎడ్ల బండిలు కుప్పకూలి ఎడ్లబండి, ఎడ్లబండిలో ఉన్న పంటతో పాటు ఆ రైతన్నలు అదే రాళ్లలో రప్పలతో అదుపు తప్పి పడి పోతు న్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఆ గుట్టపై ఉన్న రైతులు తలో కొంత డబ్బులు వేసుకొని ప్రతిసారి రైతులు గ్రామస్తులు ఆ రహదారి బాగు చేసుకుంటారు. చిన్న వర్షం పడ్డ మళ్ల రహదారి మొత్తం గుంతలు



గుంతలుగా మారి వెళ్లడానికి వీలు లేకుండా తయారయ్యే విధంగా మారుతుందని స్థానిక రైతులు వాపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

గుట్టపై రహదారి వేసి మా గోడును తీర్చండి
- లింగాల రాజన్న, రైతు

మా రహదారిని ఎప్పుడు పట్టించుకోరు. నాలుగు తరాల నుం ఇదే పొలంలో మేము వ్యవసాయం చేస్తున్నాం. ప్రతి ఏడాది ఇదే తంతు. వర్షాలు పడితే చాలా మాకు వెళ్లలేని విధంగా రహదారి తయారవుతుంది. పంటలు పండించాలంటే చాలా ఇబ్బంది పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని మాకు రహదారిని నిర్మించాలి.

## తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రొ.జయశంకర్ చేసిన సేవలు మరువలేనివి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త తొలితరం ఉద్యమకారుడిగా ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని, ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషిచేశారని, ఆయన చేసిన సేవలను ఎప్పటికీ మరిచిపోలేమని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం రోజు జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో, పోలీసు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ 89వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ 1969 తొలి తరం తెలంగాణ ఉద్యమంలో నాన్ ముల్కీ ఉద్యమంలో ఇడ్లీ-సాంబర్ గోబ్యాక్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. తెలంగాణ ప్రజల యాస, భాష, సంస్కృతులు, జీవన విధానంపై పూర్తి అవగాహన ఉన్న జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు వ్రాసి తెలంగాణలోనే కాకుండా దేశంలోని ఇతర ప్రాంతాల్లో విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారన్నారు. జయశంకర్ సార్ తన అస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకింతం చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో సకల జనులను భాగస్వామ్యం వేయడానికి తెలంగాణ భావజాల వ్యాప్తి ప్రజా ఆందోళనలు, రాజకీయ ప్రక్రియలను అణచివేత చర్యలను తీవ్రంగా ఖండిచారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు రమేష్, రామకృష్ణ, రాంనిర్జన్, ఆర్ఎస్సైలు క్యాంపు సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** ఈ రోజు నుండి ఈ నెల 10వ తేదీ వరకు గృహలక్ష్మీ పథకం దరఖాస్తులు స్వీకరిచండం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. సొంత ఇంటి స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మించుకునే ఆర్ధిక స్థోమత లేని వారికి ప్రభుత్వం ఇల్లు నిర్మించుకునేందుకు 3లక్షల రూపా యల ఆర్థిక సహాయం అంది ంచేందుకు గృహలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, పథకం అమలుకు మార్గదర్శకాలను జారీ చేసిందని తెలిపారు. జిల్లాలోని 3 అసెంబ్లి నియోజకవర్గాలకు జారీ చేసిందని తెలిపారు. జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గాలకు 9వేల 400 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని గృహలక్ష్మీ పథకం లబ్ధి కోసం అవసరమైన వారు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక గృహలక్ష్మీ కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అర్హత గల అభ్యర్థులు సకాలంలో దరఖాస్తు చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కన్నెర్ర చేసిన కండ్ల కలక

మంచిర్యాల ప్రభాతవార్త

మానవునిలో కళ్లు, చెవులు, ముక్కు, నాలుక, చర్మం అని మనిషి శరీరం ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలో కలిసి మనసు అధీనంలో పని చేస్తుంటాయి. ఈ ఇంద్రియాలన్నీ బాహ్య ప్రపంచంతో అనుబంధం కలిగివిషయాలను మనుస్సుకు అందిస్తుంటాయి. జ్ఞానేంద్రియాలు నయనం ప్రధానం అని పెద్దలు తరతరాలుగా సామె తగా చెపుతున్న నిజాలు తెలిసినవే. గత వారం రోజుల క్రితం వర్షాల, వరదల కారణంగా వ్యర్ధాలతో బ్యాక్టీరియా, వైరస్‌లు ప్రబలించి రసాయనిక వ్యర్ధాలతో కలుషితమై వాతావరణ మార్పులు చెంది విష వాయువులు విరజిమ్ముతూ ఆ జ్ఞానేంద్రియాలలో అతి ముఖ్యమైన కన్నుపై నేడు ప్రభావం చూపుతుంది. మానవుని కన్ను జీవులన్నింటిలోకెల్లా సరళమైన కళ్లు సూక్ష్మ జీవులలో ఉంటాయి. ఇవి పరిసరాలలో కాంతిని ఉనికిని గుర్తించి వెలుగు చీకట్ల మధ్య భేదాన్ని మాత్రమే తెలియజేస్తాయి. వీటి ఆధారంగా జీవ వలయాలు నిర్ధేశించబడతాయి. కిష్టమైన జీవులల్లోని కళ్లు రెటీనాలోని కణాల ద్వారా సమాచారం మెదడుకు చేరవేస్తుంది. అటువంటి అతి ముఖ్యమైన కండ్లనే కండ్ల కలకతో కన్నెర్ర చేసింది. ఈ కండ్ల కలక రెండు కళ్లపై ప్రబావితం చేసి కంటి స ంక్రమణ ఒకరి నుండి మరొకరికి అంటువ్యాధిగా వ్యాప్తి చెందటానికి దారి తీస్తుంది. గ్రామాలలో ప్రధానంగా పారిశుద్ధ్య పనులు ఎక్కడివక్కడే ఆగిపోవడంతో మురికి కాలువలపై నిల్వ ఉన్న బ్యాక్టీరియా వైరస్‌లను ఈగలు, దోమలు మండల వ్యాప్తంగా అన్నిగ్రామాలను మోసుకెళుతూ కండ్ల కలకను వ్యాప్తి చేస్తున్నాయి. ముఖ్యంగా ప్రభుత ్వ, ప్రైవేట్ పాఠశాలలు, గురుకల సంక్షేమ హాస్టళ్ల లోని విద్యార్థులు ఒకరి నుండి మరొకరికి తొందరగా వ్యాప్తి చెందుతుంది. చిన్న పెద్ద తేడా లేకుండా కండ్ల సమస ్యలతో ఇబ్బంది పడు తున్నారు. కండ్ల కలక రావడం దీని ప్రారంభ లక్షణాలు. బ్యాక్టీరియా బయట పడిన 5రోజుల నుండి 12 రోజులలో కనబడతాయి. వీటిలో తేలికపాటి దురద, కళ్లు, కనురెప్పల చికాకు, కళ్ల నుండి నీరుకారడం, కళ్లు ఎర్రగా కావడం, తెరవలేకపోవడం, కళ్లల్లో నొపి ్ప, మసకగా కనపడటం, కార్నియా దెబ్బతినడం వంటివి జరుగుతాయి. ఇది కార్నియల్ పూతల అభివృద్ధికి, దృష్టి నష్టానికి దారితీసు ్తంది. అవసరం లేదని జాగ్రత్తలు పాటిస్తే చాలు కండ్ల కలక నివారించ వచ్చని భరోసా

## అమ్మ ఒడి ఎన్‌జిఓ అన్నదాత ప్రాజెక్ట్ టెక్నో డన్స్ అకాడామీ ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని ప్రతి ఆదివారం నిర్వరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా ఆదివారం రోజున బెల్లంపల్లి పట్టణంలో అన్నమోరామచంద్ర అని అలమటించే ఎందరో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి 200వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. స్నేహితుల దినోత్సవం సందర్భంగా పేరు చెప్పుకోని దాత మదీన టెంట్ హౌజ్ ఉస్మాన్ సహకారంతో అన్నదానం చేయడం జరిగింది. బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తా



పల్లేటూరి బస్టాండ్ నందు యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ బెల్లంపల్లి బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడామీ గ్రాండ్ మాస్టర్ హనుమండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 200వ సారి అన్నదాన కార్యక్రమం సాగింది. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అమ్మ ఒడి సభ్యులు హనుమండ్ల సువర్ణ, అమూల్య, గన్నేవరం తిరుమల చారి, రంగ సురేష్, సిద్ధమల్ల రఘు, దొమల మధుకర్, మేడిపల్లి రమేష్, కామేరా శివ, శ్రీనివాస్, యూసఫ్, చెందుపట్ల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**జన్నారం, ప్రభావార్త**

తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన ఉద్యమానికి దిశా నిర్ధేశం చేసి ఒక దిక్సూచి లా నిలిచి ఉద్యమం ముందుకు నడవడంలో ముఖ్య పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని జన్నారం మండల విశ్వ బ్రహ్మణ సంఘం అధ్యక్షుడు కడార్ల నర్సయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రొఫేసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో అందరికీ రాష్ట్ర అవశ్యకత గురించి తెలియచేసి అందరిలో చైతన్యం తీసుకువచ్చి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఉద్యమంలో తోడు నీడగా ఉండి ఉద్యమం దిగ్విజయంగా ముందుకు సాగడంలో ప్రొఫెసర్ జయశంకర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. అంతటి మహానీయుడు విగ్రహానికి పూలయాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నర్సిగోజు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు చీలోజు రాజబాబు, ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్, కార్యదర్శి దానోజు శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి 12వ వార్డులో పగిలిపోయిన వాటర్ పైప్ లైన్‌కు మరమ్మతులు

**-వార్డులో ఇంటింటికి మిషన్ భగీరథ వాటర్ ట్యాప్ కొత్త కనెక్షన్లు**

**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

బెల్లంపల్లి పట్టణంలోని 12వ వార్డు కాల్ టెక్స్ ఏరియాలో వివేకానంద స్కూల్ లైన్‌లో మినీ వాటర్ సప్లైకి సంబంధించిన పైప్ లైన్ పగిలిపోవడం వల్ల దాదాపు సుమారు ఆ లైన్ మొత్తం నీటికి ఇబ్బంది అయ్యింది వార్డు కౌన్సిలర్ నెల్లి శ్రీలత ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేతా-శ్రీధర్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య సహకారంతో కొత్త పైప్ లైన్ వేయించి నీటి సరఫరా పునరుద్ధరించడం జరిగింది. అంతే కాకుండా ఎవెవరికైతే మిషన్ భగారథ వాటర్ టాప్ కనెక్షన్స్ లేని వారికి ఇంటింటికి కొత్త ట్యాప్ కనెక్షన్స్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నెల్లి రమేష్, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, మిషన్ భగీరథ పంప్ ఆపరేటర్ సింగన్న, బస్తీ ప్రజలు, వార్డు శానిటేషన్ వర్కర్స్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దామని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పిడుగు రామస్వామి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్ర ౦పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి సదానందం, గుర్రాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షుడు సిరాజ్, యూనిట్ అధ్యక్షుడు కె.రమేష్, అసోసియేట్ అధ్యక్షురాలు అమల మేరి, సభ్యులు భీంరావు, సుభాష్ సింగ్,



నర్సయ్య, లూరథమ్మ, తదిరతులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

కుంటాల మండలంలోని బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని కల్లూర్ సాయిబాబా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గంగామణి బుచ్చన్న, టీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, ఆత్మ చైర్మెన్ అశోక్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ తూర్పాటి వెంకటేష్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ప్రవీణ్, కఉంటాల సర్పంచ్ సమత వెంకటేష్, అంధకూర్ సర్పంచ్ కిషన్ దౌనెల్లి సర్పంచ్ అహ్మద్, ఓలా సర్పంచ్ కనీస్ ఫాతిమా, హైమద్, లింబ సర్పంచ్ ఆనంద్‌రావు పటేల్, లింబా కె సర్పంచ్ మల్లేష్, ఎంపిటిసి మధు, మార్కెట్ కమిటి డైరెక్టర్ సాయి, ఏఎంసి డైరెక్టర్ గజ్జారాం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ భోజన్న, రమణగౌడ్, ఖాదిర్, మురళీ , రజిని, ఇంద్రారెడ్డి, రాజు, శ్రీను, రమేష్, సునీల్ రెడ్డి, గోకుల్, తాటి మహేష్, గోపఆల్, ఉదయ్, రాకేష్, మహిపాల్, గజేంధర్, చందు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త

## బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ముధోల్, ప్రభాతవార్త :**

ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రోజున ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకలను ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిదులు, నాయకులు, అధికారులు కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ అనునిత్యం ప్రజల కోసం పనిచేస్తూ, ఆయన నూరెళ్లు పోసుకుని ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేంధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పోతన్న యాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**నస్పూర్, ప్రభాతవార్త**

భారత జాగృతి విద్యార్థి విభాగం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు తోకల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు లింగంపల్లి ప్రేమ్‌రావు, సాహిత్య విభాగం అధ్యక్షులు దుర్గం రాజేశం గౌడ్, జాగృతి నాయకులు ఆంజనేయులు, కిట్టు, రాజేశ్, రఘు, వేణు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## దిలావర్‌పూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరిక



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మెట్టు రాజు పటేల్, దేవరావు పటేల్, భోజారాం పటేల్‌తో పాటు పలువురు బీజేపీ నేత మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ రాజేశ్వర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, వీరేష్, శైలేశ్వర్, చందుతోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోషకాల గని.. బోడకాకరకాయ

## -బోడకాకరకాయతో భలే ప్రయోజనాలు... ఎన్నో వ్యాధులకు చెక్
## -మటన్, చికెన్ దండగ.. బోడ కాకరకాయ ఉండగా
## -చికెన్ కంటే అధిక ధరకు అమ్ముడుపోతున్న బోడ కాకరకాయ



**నస్పూర్, ప్రభాతవార్త**

కూరగాయ పంటల్లో విశిష్ట ఔషధ గుణాలు, పోషక విలువలు కలిగిన కూరగాయ బోడకాకర, అడవులు, తుప్పల్లో సహజసిద్ధంగా పెరిగే బోడ కాకరకాయ పోషకాల గని అని అనడంలో అతిశయోక్తి లేదు. బోడకాకరనే అడవి కాకర, ఆగాకర అనే పేర్లతో కూడా పిలుస్తుంటారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితోల్లో ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్య శరీరంలో సరైన రోగ నిరోధక శక్తి ఉండటం ఎంతో అవసరం. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ రోగ నిరోధక శక్తిని పెంపొందింపజేసే ఆహారల వైపు మొగ్గు చూపుతున్నారు. శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంపొందించే కూరగాయలలో బోడ కాకరకాయ ఒకటి. కూరగాయలు అన్ని వేళలా దొరుకుతాయి. కానీ బోడ కాకరకాయ మాత్రం అనినన సమయాల్లో దొరకదు. బీడు భూముల్లో, పర్వత ప్రాంతాల్లో తొలకరి వర్షాలు కురిసినప్పుడు బోడకాకర మొలకెత్తి ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు లభిస్తుంటాయి. వర్షాకాలంలో అటవీ ప్రాంతంలో పండే ఈ బోడ కాకరకాయకి మార్కెట్లో ఎంతో డిమాండ్ ఉంది. ప్రస్తుతం కొంతమంది ఔత్సాహిక రైతులు బోడ కాకరకాయ పంట సాగు చేస్తూ లభాలు పొందుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు అడవుల జిల్లాగా పేరొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బోడ కాకరకాయ విరివిరిగా లభిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు, చిన్నారులు, పశువుల కాపరులు అడవుల్లో సేకరించి, స్థానిక మార్కెట్లో అమ్ముతున్నారు. ఇది సీజన్ కూరగాయ అవ్వడం వలన దీని ధర మిగతా కూరగాయలతో పోలిస్తే కాస్త ఎక్కువగా ఉంటుంది. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన ఈ కాకరకాయ ప్రస్తుతం మార్కెట్లో కిలో 300 రూపాయల వరకు ధర పలుకుతుంది. కేవలం వర్షాకాలం మాత్రమే దొరకడం, ఎటువంటి మందులు పిచికారీ చేయకపోవడం, ఔషధ గుణాలు మెండుగా ఉండడంతో ధర కాస్త ఎక్కువైనా బోడ కాకరకాయలను తినడానికి చాలామంది భోజన ప్రియులు ఆసక్తి చూపిస్తారు.

**-బోడ కాకరతో భలే ప్రయోజనాలు...ఎన్నో వ్యాధులకు చెక్....**

కేవలం ఈ సీజన్‌లో మాత్రమే లభించే ఈ కాకరకాయలను తినడం వల్ల మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. బోడకాకరలో పీచు పదార్థాలు, విటమిన్లు, యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వానాకాలం బోడ కాకరకాయలు తింటే సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువ అని, ఇందులో బి1, బి2,బి3 వంటి విటమిన్లు అధికంగా ఉంటాయని బోడ కాకరకాయ తినడం వల్ల బీపీ. షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు అదుపులో ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. బోడ కాకరకాయలు మాత్రమే కాకుండా ఈ చెట్ల వేర్లు, ఆకుల రసాన్ని కూడా వివిధ ఆయుర్వేద మందులలో ఉపయోగిస్తారు. బోడ కాకరకాయలు తినడం వల్ల పోషకాలు మన శరీరానికి అంది తీవ్రమైన తలనొప్పి, జుట్టు రాలడం, చెవి నొప్పి, దగ్గు వంటి ఇన్‌ఫెక్షన్లకు దివ్యఔషధంగా పనిచేస్తుంది. బోడ కాకరలోని ప్లవనాయిడ్లు వయస్సు మీరి వచ్చే ముడతలను నియంత్రిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. కిడ్నిల్లో రాళ్లకు చెక్ పెడుతుంది. గర్భిణులు బోడ కాకరకాయ కూర చేసుకొని తింటే గర్భస్త శిశువు ఎదుగదలకు ఎంతో దోహదపడుతుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించి గుండె సంబంధిత వ్యాధులను నియంత్రించడంలో బోడ కాకరకాయలే ప్రధాన పాత్ర పోషిస్తాయి. తరుచూ తీసుకోవడం వల్ల దీనిలోని పోషకాలు శరీరంలో ఏర్పడే కాన్సర్ కారకాలను నాశనం చేస్తాయి.

**-మటన్, చికెన్ దండగ, బోడ కాకరకాయ ఉండగా...**

మటన్, చికెన్ కంటే అత్యధిక పోషకాలు బోడ కాకరకాయలో ఉంటాయి. శాఖాహార భోజనం చేసే వారికి ఇది అద్భుతమైన కూరగాయ అని చెప్పాలి. చాలామంది శ్రావణ మాసంలో మాంసాహారానికి దూరంగా ఉంటారు. అందుకే ఈ సమయంలో ఇంటికి బంధువులు వస్తే ప్రత్యేకంగా ఈ బోడ కాకరకాయతో వంటలు చేసి పెడతారు.

**-చికెన్ కంటే అధిక ధరకు అమ్ముడుపోతున్న బోడ కాకరకాయ**

మార్కెట్లో కిలో ధర 200 రూపాయలు ఉండగా, కిలో బోడ కాకరకాయ ధర 300 రూపాయలు ఉన్నప్పటికి బోడ కాకరకాయ విశిష్టత తెలిసినవారు మాత్రం కొనడానికి వెనుకడుగు వేయడం లేదు.

**-బోడ కాకరకాయ మంచి గిరాకీ ఉంది**

-స్వామి కూరగాయల వ్యాపారి, మంచిర్యాల

కుమురంభీం జిల్లా జైనూర్‌కు చెందిన రైతు నుండి బోడ కాకరకాయ కొనుగోలు చేశాను. ప్రతి యేడాది వర్షాకాలం సీజన్‌లో బోడ కాకరకాయ వ్యాపారం చేస్తుంటారు. ఈ ఏడాది బోడ కాకరకాయకు మంచి గిరాకీ ఉంది. మిగతా కూరగాయలతో పోలిస్తే ధర కాస్త ఎక్కువగా ఉన్నప్పటికీ బోడ కాకరకాయ కొనడానికి స్థానికులు ఉత్సాహం చూపిస్తున్నారు.

# తిరుపతిలో జరిగే జాతీయ ఓబిసి మహాసభను విజయవంతం చేయండి



**జన్నారం, ప్రభాతవార్త**

సోమవారం తిరుపతిలోఎ జరిగే జాతీయ ఓబిసి మహాసభను విజయవంతం చేయాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ అన్నారు. మండల కమిషన్ సిఫారుసులను అమలు చేయాలని దేశవ్యాప్తంగా బీసీలకు రాజకీయ రిర్వేషన్లు చట్ట సభల్లో కల్పించాలని బీసీ కులగణన చేపట్టాలని బీసీ జాతీయ సంక్షేమ సంఘం డిమండ్ చేస్తుందని అన్నారు. దీనిపై నేడు తిరుపతిలో ఎస్వీ యూనివర్సిటీలోని మహతి ఆడిటోరియంలో జరిగే అఖిల భారత ఓబిసి మహాసభను బీసీ ప్రతినిధులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తిరుపతిలో జరిగే మహాసభలో ప్రవేశ పెట్టాల్సిన డిమాండ్లు తీర్మానాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేయటానికి జాతీయ సంఘం పూనుకోవాలని మన హక్కులను సాధించుకొనటానికి జాతీయ సంఘాలు ముందకు వచ్చి ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని కోరారు. బీసీ కులాల ఐక్యత కొరకు హక్కుల కొరకు బీసీ కులాలలోని అన్ని కులాల వారు సమైక్యంగా ముందుకు వచ్చి మన మక్కులను సాధించుకోవడానికి మనము ఇలాంటి సభలు సమావేశాలు ఢిల్లీలో జరిగే ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేప నర్సింహులు, కోడూరి చంద్రయ్య, కదార్ల నర్సయ్య, బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఎంబడి సత్తన్న, కోడి జుట్టు రాజయ్య, పిల్లి మల్లయ్య మూల భాస్కర్ గౌడ్, ఐలవేని రవి తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో దేనికైనా కొలగొట్టి అక్రమ నిర్మాణాలు చేస్తాం అడిగేది ఎవరు మమ్మల్ని టిబిజికేఎస్ ఏరియా ప్రతినిధి

**మందమర్రి, ప్రభాతవార్త**

మందమర్రి పట్టణంలోని ఇంటి నెంబర్ 491 మొదటి జోన్ క్వార్టర్లను టిబిజికెఎస్ లీడర్ నేలమట్టం చేసి విలాసంతమైన భవనం నిర్మిస్తూ ఉంటే సింగరేణి అధికారులు ఎందుకు చర్య తీసుకోవడం లేదని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మందమర్రిలో సామాన్యులకు ఒక న్యాయం అధికార పార్టీ నాయకులకు ఒక న్యామా దీని పైన చర్య తీసుకొని యెడల సామాన్యులు సైతం సింగరేణి స్థలాలపై సొంత నిర్మాణాలు చేపడితే ఆపాల్సింది అవసరం సింగరేణి అధికారులకు లేదని ప్రజలు కోరడమైనది.



## మంచిర్యాల వార్త

# అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెప్పడం శోచనీయం

## -మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్ రావు
## -ఎమ్మెల్యే తీరును తప్పుబట్టిన ప్రేమ్‌సాగర్ రావు



**నస్పూర్, ప్రభాతవార్త**

అసెంబ్లీలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మంచిర్యాల మాత శిశు ఆసుపత్రి గురించి ప్రస్తావిస్తే శంకుస్థాపన సమయంలో తాను ఎమ్మెల్యేగా లేనని అసెంబ్లి సాక్షిగా పచ్చి అబద్దాలు చెప్పడం శోచనీయమని మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్ రావు అన్నారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల గోదావరి తీరంలో కలెక్టర్ కార్యాయలం సముదాయ భవన నిర్మాణానికి అనువుకాని స్థలంలో మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి ఎలా నిర్మించారని మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, ఎమ్మెల్యే దివాకర్ రావును ప్రశ్నించారు. కలెక్టర్ కార్యాలయం కోసం స్థలం పరిశీలించిన ఆర్‌అండ్‌బి అధికారులు గోదావరి ఉప్పొంగితే నీట మునుగుతుందని నివేదిక ఇచ్చారని, అదే స్థలంలో నీట మునుగుతుందని తెలిసినా ఉద్దేశ్యపూర్వకంగా మాత శిశు ఆసుపత్రి నిర్మించారని ధ్వజమెత్తారు. మాతా ఆసుపత్రిఆ గోదావరి తీరంలోని భవనంలో నిర్వహించవద్దని సూచించారు. వరద బాధితులు వారి గోడు చెప్పుకోవడానికి ఎమ్మెల్యే ధ్దగరికి వెళితే ఆ ప్రాంతంలో ఎందుకు ఎండ్లు కట్టుకున్నారని ప్రశ్నించడం సరికాదన్నారు. రైతు రుణమాఫీ ప్రకటన వెనక కాంగ్రెస్ ఉద్యమం ముమ్మాటికీ ఉందన్నారు. రైతు రుణమాఫీ ప్రకటన జాప్యం వల్ల రైతుల పై ఆర్థిక భారం పడిందని తెలిపారు. దేశంలో ఎక్కడా రైల్వే అండర్ బ్రిడ్జిలకు గేటు ఉండదని మంచిర్యాలలో మాత్రమే ఉందని ఎద్దేవా చేశారు. నిర్మాణ లోపం వల్ల వర్షం పడితే నీళ్లు చేరితే రాకపోకలు నిలిచిపోతున్నాయని అన్నారు. ప్రధాన కూడళ్లలో నిర్మిస్తున్న సర్కిల్‌ల సైజ్ తగ్గించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఇతర నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సావాలు



**మంచిర్యాల, ప్రభాతవార్త**

తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ఐబీ నందు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సేవలను అనేక విధాలుగా కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి మలి దశ ఉద్యమాలతో పాటు నాన్ ముల్కీ ఉద్యమంలో కూడా ఇడ్లీ సాంబార్ గోబర్ గో బ్యాక్ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించి ప్రతిరోజు తెలంగాణ ధ్యాసతోనే జీవించిన మహా మనిషి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్ పట్టణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్, కోశాధికారి సల్ల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు బియ్యాల సత్తయ్య, పెద్దపల్లి సూరయ్య, హిమ్మత్ సింగ్ అక్కెనపల్లి మధు, పట్టన కార్యదర్శి వెన్నంపల్లి రవి, బద్ది శీను, జక్కుల రవీందర్, నులికొండ శ్రీనివాస్, వైద్య రవి, కోటూరి కిరణ్, గుమ్ముల శ్రీనివాస్, గుమ్ముల సుదర్శన్‌లతో పాటు బీసీ నాయకులు పడాల రామన్న, పొద్దున మల్లేష్, చంద్రగిరి శంకర్, కొదు రాజు, కాయిత యాదగిరి పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి

**... పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన జడ్పీ వైస్ చైర్మన్**

**... అవయవదానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు**

బ్రేయిడ్ డెడ్ కారణంగా





*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :* కాగజ్‌నగర్ మండలంలోని విలేజ్ నెం.12కు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ సురేష్ మండల్ ఇటీవల ప్రమాదవశాత్తు పశువు ను ఢీ కొట్టడం తీవ్ర గాయాలు కాగా బ్రేయిడ్ డెడ్ అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జడ్పీ వైస్ చైర్మన్ వెంట బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

**రిటైర్డ్ ఆర్మీ జవాన్ అవయవదానికి ముందకు వచ్చిన కుటుంబ సభ్యులు**

దేశసేవ కోసం జీవితాన్ని అంకిత చేశాడు. తాను చనిపోయాక అతని అవయవాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందకు వచ్చారు. కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్ విలేజ్‌నెం. 12కు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాస్ సురేష్ మండల్ గతనెల జూలై 31వ తేదీన ప్రమాద వశాత్తు పశువును ఢీ కొట్టిన ఘటనలో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. దీంతో అతని కుటుంబ సభ్యులు అవయవదానికి ముందకు వచ్చారు. సురేష్ మండల్ నుండి సేకరించిన అవ యవాలను డాక్టర్ మరో ఎనిమిది మందికి అమర్చి ప్రాణాలు కాపాడారు. తమ కుమారుడు చని పోయి కూడా అవయవదాయాలతో ఎనిమిది మందిని కాపాడడం తమకు ఆనందాన్ని కల్గిస్తుందని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భాగ్య తపాసి మండల్, కుమార్తె అనుష్క ఉన్నారు. ఆదివారం నిర్వహించిన సురేష్ మండల్ అంత్యక్రియల్లో ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ సొసైటి అసోసియేషన్ శివకుమార్, జనరల్ సెక్రటరి సునిల్ మండల్ వైస్ ప్రెసిడెంట్ పి. మండల్, స్టేట్ కోఆర్డినేటర్ అబ్దుల్ నయీమ్, గ్రామస్థులు,యువకులు పాల్గొన్నారు.



# పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

**..జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి**



*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త*

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వడేపల్లి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పద్మశాలీ సంఘం జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కొండ లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఇరుకుల అంజనేయులు, కడదాసు మల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మారని వెంకటేశ్వర్లు, కోశాధికారి వనమాల మురళీ కృష్ణ, గౌరవాధ్యక్షులు సామల రాజయ్య,లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యవర్గం సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని అందుకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఆసిఫాబాద్‌లో నిర్మిస్తున్న పద్మశాలీ సంఘం భవనానికి రూ. 50 లక్షల రూపాయలతో పాటు స్థలం కోసం స్వయంగా 5 లక్షల రూపాయలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో మహనీయుడైన కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముందుగా మార్కొండేయ ఆలయం నుండి పట్టణంలోని పొట్టి శ్రీరాములు, గాంధీ చౌక్, వివేకానంద చౌక్, కుమ్రం భీం చౌక్ మీదుగా సభ వరకు పద్మశాలీలు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా టీజీవో సంఘం అధ్యక్షుడు శ్యామ్ నాయక్, ఎంపిపీ మల్లికార్జున్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్ మార్కెట్ కమిటి ఐర్మన్ గాదేవని మల్లేష్, మాజీ చైర్మన్ చిలువేరు వెంకటేశ్వర్ల, బీసి సంఘం జిల్లా అధ్యక్షుడు రూపున రమేష్, బీజేపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, పద్మ శాలీ సంఘం రాష్ట్ర నాయకులు నల్ల కనకయ్య , గుండా శంకర్, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శుళు, కోశాధికారులు, పద్మశాలీలు హాజరయ్యారు.

# శ్రీసత్యసాయి సుజల ప్రవంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు




*కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :* కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్‌పంప్ ఏరియాలో ముద్దిన హాలీ శ్రీ సత్యసాయి సుజల ప్రవంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయి స్వసత్య క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ యొక్క ట్రస్టు సద్గురు శ్రీ మధుసూదన్ సాయి ఆధ్వర్యంలో వ్యవస్థాపించారు. గత కొద్ది రోజులుగా ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతీ గురువారం ప్రత్యేక స్త్రీల వైద్య నిపుణుల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ప్రథమ చికిత్సలు నిర్వహించి వారికి ఉచితంగా పరీక్షలు మరియు ఉచితంగా మందులు పంపిణి చేస్తున్నారు. ఇక్కడికి వచ్చిన పేషెంట్లకు బయట నిర్వహించే పరీక్షలు సైనం (స్కానింగ్) ఖర్చు మొత్తాన్ని ట్రస్టు ద్వారానే భరిస్తున్నారు. అదే విధంగా ప్రతీ ఆదివారం జనరల్ వైద్యులు డాక్టర్ శ్యామ్ మరియు డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పరీక్షలు నిర్వహించి వచ్చిన పేషెంట్లకు ట్రస్టు ద్వారా ఉచితంగా మందులను సైతం పంపిణి చేస్తున్నారు. ఇవే కాకుండా సిర్పూర్ నియోజకవర్గంలోని ఐదుగురికి ట్రస్ట్ ఆధ్వ్యంలో ఖర్చులు భరించుకొని ఇతర రాష్ట్రంలో గుండే ఆపరేషన్లు సైతం నిర్వహించారని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. దీనిలో భాగంగా ఆదివారం 77 మంది పేషెంట్లకు పరీక్షలు నిర్వహించారు. వీరికి ట్రస్టు ఆధ్వర్యంలో అల్పాహారాన్ని చేసి పరీక్షలకు వచ్చిన పేషెంట్లకు ట్రస్టు ద్వారా ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రఘువీర్ సింగ్, బట్టు మల్లేశం, భాస్కర్,లక్ష్మణ్, శివ, అశోక్, ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సన్మానం నిర్వహించారు.

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన మాలీ సంక్షేమం సంఘం నాయకులు

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ



అధ్యక్షుడు, కేంద్ర మంత్రి వర్యులు, కిషన్‌రెడ్డిని మాలీ సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురె శ్యామ్‌రావు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని మాలీ కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చేలా పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని మంత్రి కిషన్‌రెడ్డికి వినతిప్రతం ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు మాలీ కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి తమవంతు కృషిచేస్తానని తెలిపిట్లు లెండుగురె శ్యామ్‌రావు తెలిపారు. మంత్రి వర్యులు కిషన్‌రెడ్డిని కలిసి వారిలో భాజపా ఓబీసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేశం, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, కోట్నాక విజయ్, జిల్లా ఉపాధ్యాక్షులు బానోత్ వెంకట్ నాయక్, ముత్త అశోక్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేవూరి నరసింహరెడ్డి, భాజపా ఓబీసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్‌లు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రొఫేసర్ జయశంకర్ జయంతి వేడుకలు




**కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :** తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు ఆచార్య ప్రొఫేసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి జీవితాంతం కృషిచేసిన ప్రొఫేసర్ జయశంకర్ జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆచార్య జయశంకర్ పోషించిన పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంఒల సీనియర్ అధ్యాపెఉడు డి. జనార్ధన్, ఎం. రాజేశ్వర్. ఐ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి.దత్రాత్రేయ పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :** ఈనెల 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని ఆదివాసి నాయకులు పిలుపు నిచ్చారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని బెజ్జూర్ మండల కేంద్రంలోని ఆదివాసి భవనంలో మండలంలోని ఆదివాసిలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఆదివాసి 9 తెగల పెద్దలు అందరూ కూడా గ్రామ గ్రామాన ఉదయం జెండాలు ఎగరవేసి, మడల కేంద్రానికి ఉదయం 11 గంటల వరకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు ప్రదర్శించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని ఆదివాసి పెద్దలు మడావి ధర్మయ్య, తలండి లక్ష్మన్, సడమేక వెంకటేష్, చింతపురి రాజారాం, కొడప శంకర్, ఆత్రం సాయి, ఎడ్ల మహేష్, జడ్మెక రమేష్, మడావి వెంకట్రావు, తలండి రాములు, పెందం తుకారాం, నైతం మహేష్, సిడాం సకారాం, కోరేత తిరుపతి, ఏనుక శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పెద్దిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

**నల్లబెల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీన్‌గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గాన్ని గతంలో ఎవరు చేయలేని విధంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పెద్దిపై కాంగ్రెస్ నాయకులు అవాకులు చెవాకులతో పాటు బురద చల్లే ప్రయత్నాలు చేయడం శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన దొంతి మాధవరెడ్డి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3వేల డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఎంపిక చేస్తే ఎక్కడ కేసిఆర్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందో అని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ఎంపిక చేయలేదని ఆయన పేర్కొన్నారు. దీనిపై ఆధారాలతో సహ బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. మరో పక్క అభివృద్ధి పనులను కాంట్రాక్టు రూపంలో చేజిక్కించుకున్న మాధవరెడ్డి ఆ పనులను చేపట్టక పోవడంతో రెండు పర్యాయాలు అపరాద రుసుముగా 50లక్షల రూపాయలు చెల్లించింది నిజం కాదా అన్నారు. మరికొన్ని పనులు దొంతి నిర్లక్ష్యంతో రద్దయిన మాట నియోజకవర్గ ప్రజలందరికి తెలుసు అన్నారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గానికి అభివృద్ధి ఫలాలు అందుకున్నప్పుడు స్వాగతించాలే తప్పా అబండాలు వేయడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు, మాధవరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పనులను బహిరంగా చర్చిద్దామని ఆయన సూటి ప్రశ్న



వేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకు నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధిచెబుతారని ఆయన హెచ్చరించారు. వీరి వెంట మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, క్లస్టర్ ఇంచార్జిలు స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, మండల శాఖ, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్‌సార్ జన్మదిన వేడులకు

**నర్సంపేట, జులై 6, ప్రభాతవార్త**

నర్సంపేట పురపాలక కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయిని వెంకటస్వామి, కౌన్సిల్ సభ్యులు తిరుమల దేవోజు, జుర్రు రాజు, శ్రీమతి కవిత, లూనావత్ రాంబాబు, శ్రీదేవి రామసహాయం, మినుముల రాజు, s, గందె రజిత, కీర్తి రాయిని, నాగిశెట్టి పద్మ, గడ్డమీది సునీత, మహబూబ్ పాషా, మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో..**

స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు తెలంగాణ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి




సందర్భంగా నెక్కొండ మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంగాని సూరయ్య, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొణిజేటి బిక్షపతి తాటిపల్లి శివకుమార్, కారింగుల సురేష్, మండల నాయకులు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, మాజీ ప్రజాప్రతినిదులు, పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

ప్రొఫేసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకలు ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలో వివిధ పార్టీలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో ఉదయ్ కుమార్ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ ఆధ్వర్యంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలు నిర్వహించారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిపిలు క్లస్టర్ ఇంచార్జిలు మండల స్థాయి, గ్రామస్థాయి, పాల్గొన్నారు.

## ప్రమాదం పొంచి ఉంది.. ప్రయాణికులు జరబద్రం

**చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**



నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి స్వంసమై ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారిన దుస్థితి మండల కేంద్రంలో నెలకొంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెన్నారావుపేటలోని కోపాకుల చెరువు పెద్ద ఎత్తున మత్తడి పోసింది. అట్టి నీటి ప్రవాహం నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారి రోడ్డు మీద నుండి ఉధృతంగా ప్రవహించింది. దీంతో వరద తాకిడికి ప్రధాన రహదారి వైపు సుమారు 100 మీటర్ల పొడుగున ధ్వంసమైంది. చెన్నారావుపేట మీదుగా నిత్యం వాహనాల రద్దీ కొనసాగుతుంది. ఇదే మార్గంలో ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాలు వెళ్ళి వస్తుంటాయి. అంతేగాక అతి సమీపంలోని గొయ్యి దర్శనమిస్తుంది. దెబ్బతిని గొయ్యితో ప్రమాదం పొంచి ఉందని పలువురు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి దెబ్బతిని నేటికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తాత్కాళిక మరమ్మత్తులుకాని సూచిక బోర్డులు కానీ ఏర్పాటు చేయక ఆర్అండ్‌బి అధికారులు, గ్రామ పంచాయతీ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## దాడిచేసిన రియల్టర్లపై కేసు నమోదు

**నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**

రియల్ ఎస్టేట్ భూమి వివాదంలో తలెత్తిన గొడవల వల్ల కుటుంబంపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ రవికుమార్ తెలిపారు. నెక్కొండ రోడ్డులో షేర్ల వీరస్వామి కుటుంబంపై రియల్టర్లు బత్తిని శ్రీనివాస్, చెలుపూరి శ్రీనివాస్, ముంజాల శ్రీనివాస్, గోయిల శ్రీనివాస్‌లతో పాటు మరో ఐదుగురు దాడి చేశారని ఫిర్యాదు వీరస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కొనసాగుతున్న పంచాయతీ సిబ్బంది



**నల్లబెల్లి,ఆగస్టు 6, ప్రభాతవార్త :**

పంచాయతీ సిబ్బంది సమ్మె ఆదివారం నాటికి 32వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎండి.యాకుబ్‌పాషా మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లోనైనా తమ సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పడాల రాజు, పులిచక్రపాణి, రాజ్‌కుమార్, కుమారస్వామి, రామ్‌చందర్, రాజు, రాజేష్, రమేష్,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పిఫ్లోర్‌లీడర్

**నల్లబెల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త**



మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన ఎద్దు రాజయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ మృతుని కుటుంబాన్ని స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పరామర్శించడంతో పాటు మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. వీరి వెంట స్థానిక సర్పంచ్ మామిండ్ల మోహన్‌రెడ్డి తదితర నాయకులు ఉన్నారు.

## మెగా రక్తదాతన శిబిరాన్ని నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన వేడుకలో జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 100 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థలకు అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అదేవిధంగా పార్టీలకతీతంగా ప్రజా సంఘాల నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పార్టీ ముఖ్య నాయకులు ప్రముఖ వైద్యులు డా.లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, శానబోయిన రాజ్‌కుమార్, నర్సంపేట రైరల్ మండల ఎంపిపి మోతో కళావతి పద్మనాభరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్, పారీన నాయకులు,పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో..**

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ కేక్ కట్ చేసి మిఠాయిలు, పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ క్లస్టర్ ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**నెక్కొండలో..**

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నెక్కొండ అంబేద్కర్ సెంటర్‌లో జన్మదిన వేడుకలు బారాస పార్టీ నెక్కొండ మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, ఫ్యాక్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సంగాని సూరయ్య, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొణిజేటి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## వసతులు లేక కనుమరుగవుతున్న నర్సంపేట మూగజీవాల అంగడి



**నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**

కనీస సౌకర్యాలు లేక నర్సంపేట మూగజీవాల అంగడి కనుమరుగువుతుందని జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరికి మధూకర్ అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలో ఉన్న అంగడిని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సందర్శించి అంగడికి వచ్చిన గొర్రెలు, మేకల అమ్మకం కొనుగోలు దారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధూకర్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో అందరికి అందుబాటులో ఉండే విధంగా ఈ అంగడి ఉందని గతంలో చుట్టు పక్క జిల్లాలకు విస్తరించి గొర్రెలు, మేకలు, ఎడ్లు బర్లు ఇతర మూగజీవాలు అమ్మకాలు కొనుగోళ్ల ఎక్కువ మొత్తంలో జరిగేవని క్రమ క్రమంగా సౌకర్యాలు లేక కేవలం గొర్రెలు, మేకలు, మాత్రమే అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నిరంతరం పట్టణ కేంద్రంలో ఉన్నప్పటికి అందరి పర్యవేక్షణ కరువైందని అన్నారు. మూగ జీవుల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు వల్లా మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు జలిక లింగన్న, జక్క రవి, శ్రీను, పేరబోయిన నరేష్, కుక్కల రాజు, కంచె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహా.. జుమిడి ఆర్ట్స్


**శ్రీనివాస్ పెన్సిల్ పడితే అద్భుతాలే**
**పెన్సిల్ అతని నేస్తం...**
**తన కళా నైపుణ్యంతో ఆకుట్టకునే చిత్రాలను గీస్తున్న కళాకారుడు**
**గురువు లేకుండానే పెన్సిల్ ఆర్ట్స్‌లో రాణింపు**
**చూపరులను ఆకట్టుకుంటున్న చిత్రాలు**
**'ఆహా ఏమీ చిత్రలేఖం' అంటూ పలువురు ప్రశంసలు**
**పెన్సిల్ ఆర్ట్స్‌లో రాణిస్తున్న చింతగూడ గ్రామ యువకుడు**
















**కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :**
లలిత కళల్లో ఒకటి చిత్రలేఖనం... కళల లోకంలో ఒక కళ చిత్రలేఖనం.. చిత్రలేఖనం ఊహకి రూపాన్ని ఇచ్చే ఒక చక్కని సాధనం.. పెన్సిల్ చేతపట్టుకొని ఒక ఆకారాన్ని పేపర్‌పై ఆవిష్కరించడం ఎంతో కష్టం.. ఉన్నది ఉన్నట్లు అందంగా ఆకుట్టకునేలా ఒక తెల్లకాగితంపై గీకాలంటే చాలా ప్రతిభ ఉండాలి... ఆ ప్రతిభకు అద్భుతం అనే పదం కూడా చిన్నబోతుంది... ఇలాంటి గొప్ప కళా ప్రతిభ ఉన్న యువ కళాకారుడు కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన జుమిడి శ్రీనివాస్. పెన్సిల్ ఇతని నేస్తం ఇతను కళ్లతో చూసి పెన్సిల్‌తో అచ్చుగుద్దినట్లు చిత్రాలను గీసేస్తున్నాడు. చిన్నప్పటి నుండి చిత్రలేఖనంపై ఉన్న ఆసక్తితో పాఠశాలలో చదివేటప్పుడు సాంఘీక శాస్త్రంలోని భారతదేశ చిత్రపటం. సామాణ్య శాస్త్రంలోని హృదయ చిత్రపటం క్కగా గీయడం చూసి పాఠశాల ఉపాధ్యాయులు మెచ్చుకొని వెన్నుతట్టి ప్రోత్సహించడం, ఇంట్లో ఖాళీ సమయాల్లో కూడా చిన్న చిన్న చిత్రాలు గీస్తూ ఉండడం చూసి కుటుంబ సభ్యులు కూడా మెచ్చుకోవడంతో పాటు స్నేహితుల ప్రోత్సాహంతో చిత్రలేఖనంపై ఆకస్తి పెంచుకున్నట్లు శ్రీనివాస్ చెబుతున్నాడు.

శ్రీనివాస్ కుంచె(పెన్సిల్) నుండి జాలువారిన చిత్రాలలో సినిమా రంగానికి , రాజకీయరంగానికి చెందిన పలువురు ప్రముఖులు ఉన్నారు. పెన్సిల్ సహాయంతో గీచిన ప్రముఖుల చిత్రాలు ఔరా అనిపించు కుంటున్నాయి. శ్రీనివాస్ తన మనసులోని భావాల ద్వారా విభిన్న రీతిలో ఉన్న ప్రముఖుల చిత్రాలను గీస్తున్నాడు. సినీ హీరోలు రామ్, సూర్య, రామ్‌చరణ్ చిత్రాలను ఉన్నది ఉన్నట్లుగా గీశాడు. ఎవరి వద్ద శిక్షణ పొందకుండా తనంటత తానే స్వతహాగా నేర్చుకుని పెన్సిల్ ఆర్ట్స్‌లో రాణిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నాడు. ఈ యువకుడు చదువుతన్న సమయంలో చిన్న చిన్న చిత్రాలను పెన్సిల్ సహాయంతో చిత్రాలను గీస్తూ పెన్సిల్ ఆర్ట్స్‌పై మక్కువ పెంచుకున్నాడు. తాను వేసిన పెన్సిల్ చిత్రాలు వాట్సాప్, ఇన్‌స్ట్రాగ్రామ్, ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేయడంతో తనలోని టాలెంట్ వెలుగు చూసింది. ఎవరి వద్ద శిక్షణ పొందకుండా పెన్సిల్ సహాయంతో పేపర్‌పైన ఆర్ట్స్ వేయడం నేర్చుకున్నాడు.





### శ్రీనివాస్ గీచిన చిత్రాలలో కొన్ని ప్రసంసలు పొందిన చిత్రాలు..

శ్రీనివాస్ కుంచె నుండి జాలు వారిన చిత్రాలలో ప్రశంసలు పొందిన చిత్రాలలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ( భాతర రాజ్యాంగ నిర్మాత), ద్రౌపతి ముర్ము (భారత రాష్ట్రపతి), కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి). కోనేరు కోనప్ప ( సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే)లతో పాటు సినీ హీరోలు రామ్, సూర్య, రామ్‌చరణ్ చిత్రాలను ఉన్నాయి. పై చిత్రాలను పెన్సిల్ సహాయంతో ఉన్నది ఉన్నట్లు గీసి ప్రశంసలు అందకుంటున్నాడు. ఈ బొమ్మలను సామాజిక మాధ్యమాలు వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగామ్, యూటూబ్‌లలో అప్‌లోడ్ చేయడంతో ఆకట్టుకుంటున్నాయి. ఇంత అద్భుతంగా పెన్సిల్ సహాయంతో ఉన్నది ఉన్నట్లుగా అచ్చుగుద్దినట్లు చిత్రాలు గీస్తున్న జుమిడి శ్రీనివాస్‌ను ప్రశంసిస్తున్నారు. పెన్సిల్ ఆర్ట్స్‌లో రాణిస్తున్న చింతగూడ గ్రామానికి చెందిన ఈ యువకుడిని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ప్రశంసిస్తూ భవిష్యత్‌లో ఆర్ట్స్‌లో మరింత రాణించాలని ఆకాక్షిస్తున్నారు.

**భవిష్యత్తులో మరిన్ని గొప్ప చిత్రాలు గీయాలన్నదే లక్ష్యం : జుమిడి శ్రీనివాస్, పెన్సిల్ ఆర్ట్స్ కళాకారుడు, చింతగూడ**

చిత్రలేఖనం అంటే నాకు చాలా ఇష్టం. ప్రతీ మణిసిలో ఏదో ఓ కళ దాగి ఉంటుంది. దానిని గుర్తించి ప్రయ్నతం మొదలు పెట్టి ఆచరణలో పెడితే అద్భుతాలు చేయవచ్చు. నాకు చిన్నప్పటి నుండి చిత్రలేఖనంపై ఆకస్త ఉండేది. ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, స్నేహితుల ప్రోత్సామంతో నాలో మరింత ఆకస్తి పెరిగింది. చిత్రలేఖనంలో మరిన్ని మెలుకువలు నేర్చుకొని భవిష్యత్తులో మరిన్ని గొప్ప గొప్ప చిత్రాలు గీసి మా చింతగూడ గ్రామస్థులకు, కుటుంబ సభ్యుల ప్రశంసలు పొందాలన్నదే నా లక్ష్యం.

## మేరా మిట్టి మేర దేశ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బీజేపీ నేతలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
మేరా మిట్టి మేర దేశ్ కార్యక్రమం వర్క్‌షాప్‌లో నిర్మల్ జిల్లా బీజేపీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్, రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత



**కడెం, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామానికి చెందిన నారి భీమన్న మతిస్థిమితం లేకుండా జీవిస్తూ ఉండేవాడు. అయితే గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆయన ఉంటున్న ఇళ్లు పూర్తిగా కూలిపోవడంతో ఉండడానికి ఇబ్బందులు పడేవాడు. ఇది గమనించిన స్థానిక సామాజిక కార్యకర్త ముంజ ప్రసాద్ తనవంతు సహాయంగా ఇళ్లుపై కప్పడానికి తగు జాగ్రత్తలు చేయించారు. అధికారులు స్పందించి నారి భీమన్నకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్య చూపాలని గ్రామ ప్రజలు అన్నారు.

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు

**ముధోల్, ప్రభాతవార్త :**
ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముధోల్ మండలం గ్రామీణ వైద్యుల సంఘం, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘం అధ్యక్షుడు డా.చాత రాజు, దుర్గా ప్రసాద్ ముధోల్ మండల గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.



# కన్నెపల్లిలో బంజరు దొడ్డిగా మారిన ప్రభుత్వ పాఠశాల

## -పట్టించుకొని అధికారులు

కన్నెపల్లి, ప్రభాతవార్త

పశువులు రోడ్లపై తిరగడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. మూగ జీవాలు రోడ్లపై పడుకోవడంతో వాహనదారులు తిప్పలు పడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులకు ఈ విషయం తెలిసిన పట్టించుకోకపోవడంతో పోలీస్ అధికారులు జోక్యం చేసుకొని గ్రామంలో తిరుగుతున్న పశువులను బంజరు దొడ్డి కబ్జాకు గురికావడంతో పశువులను స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తొలి పంచాయతీ కారోబార్‌తో జరిమానా విధిస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో కన్నెపల్లి ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బందితో పశువులను గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలోకి తీసుకువచ్చారు. రెండు రోజుల క్రితం పోలీసులు గ్రామ పంచాయతీ



అధికారులు డప్పు చాటింపు చేసిన యజమానులు ఎవరు పట్టించుకోవడం లేదు. దీనికి తోడు గ్రామ పంచాయతీ సర్పంచ్ పట్టించుకోవడం విడ్డూరం. గతంలో ఉన్న బంజర దొడ్డి కబ్జాకు గురైన సర్పంచ్ పట్టించుకోవడంలేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై సర్పంచ్‌ని వివరణ కోరగా అసలు ఈ గ్రామంలో ప్రభుత్వ పరంగా బంజరు దొడ్డి అనేది లేదని బదిలీస్తూ నాకు దానికి ఎటువంటి సంబంధం లేదని బదులు ఇవ్వడం గమనార్హం. మూగజీవాల యజమానులకు రోడ్డుపై తిరుగకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని చెబుతూ, ఆక్రమణకు గురైన బంజర్ దొడ్డిని గ్రామ పంచాయతీకి అప్పచెప్పాలని ప్రజలు పేర్కొంటున్నారు. కన్నెపల్లి మండల ప్రతినిధి కన్నెపల్లి మండల ఎస్ఐ నరేష్‌కు చరవాణి ద్వారా వివరణ అడగగా కన్నెపల్లిలో వాహనదారులకు ఇబ్బంది కలిగేలా పశువులు రాత్రి సమయాల్లో రోడ్లపై తిరుగు న్నాయి. గ్రామస్తులకు పలు మార్లు చెప్పిన ఎవ్వరూ పట్టించుకోలేదని ఊర్లో దొడ్డి లేకపోవడంతో పాఠశాలకు తరలించాము అని పేర్కొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

## ... జిల్లా జాగృతి అధ్యక్షుడు పర్శ చంద్రశేఖర్

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

స్వరాష్ట్ర సాధనే ఊపరిగా చివరి వరకు పోరాడిన మహానుబావుడు ప్రొఫేసర్ జయశంకర్ సార్ అని ఆయన కన్న కలల సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషిచేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు పర్శ చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం భారత జాగృతి 17వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పర్శ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రొఫేసర్ జయశంకర్ సార్ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనే ఊపిరిగా, చివరి వరకు పోరాడిన మహనుబావుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. ఆయన రగిలించిన భావజాల వ్యాప్తే నేటి తెలంగాణ సాధ్యపడిందని అన్నారు. 2006లో జయశంకర్ సార్ స్పూర్తితో తెలంగాణ జాగృతిని కల్వకుంట్ల కవిత స్థాపించడం జరిగిందని అన్నారు. నేటి వరకు తెలంగాన సంస్కృతి సంప్రదాయాలు కాపాడడంలో ముందుం టుందని అన్నారు. తెలంగాణ యువత కూడా ఆయన కన్న కలల సాధనకై కృషి చేయాలని అన్నారు. జాగృతి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ తాలూకా



అధ్యక్షులు డోకె దామోదర్, జిల్లా మహిళా కన్వీనర్ మాచర్ల వినోద, తాలూకా మహిళా కన్వీనర్ మల్లీశ్వరి కాగజ్‌నగర్ మండల కన్వీనర్ శ్రీనివాస్, విద్యార్థి విబాగం కన్వీనర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విద్యా సంస్థల్లో పర్యావరణ కెప్టెన్ల ఎంపిక

**-విద్యా సంస్థల్లో పర్యావరణ పై ప్రత్యేక సిలబస్**

**-పాఠశాల పీఈటి సారథ్యంలో కార్యక్రమాలు**

**-ఏడాది పొడువునా పర్యావరణ చైతన్య కార్యక్రమాలు**

**-సంస్థ డైరెక్టర్(పర్సనల్, ఫైనాన్స్) ఎన్.బలరాం**

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి విద్యా సంస్థ ఆధ్వర్యంలో ఆరు జిల్లాలో నిర్వహిస్తున్న అన్ని కళాశాలలు, పాఠశాలల్లో పర్యావరణ అవగాహన, చైతన్యం పై ప్రత్యేక సిలబస్‌ను బోధించనున్నామని సింగరేణి సంస్థ డైరెక్టర్(పర్స నల్, ఫైనాన్స్) ఎనన.బలరాం ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏడాది పొడువునా అనేక పర్యావరణ హిత కార్యక్రమాలు నిర్వ హించడం కోసం ప్రతి తరగతి నుండి ఒక



చురుకైన విద్యార్థిని పర్యావరణ కెప్టెన్‌గా ఎంపిక చేస్తు న్నామని, పాఠశాల లేదా కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కమి టీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు కనుక చిన్నతనం నుంచే పర్యావరణం పైన అభిమానం, చైతన్యం కలిగించడం కోసం ఈ బృహత్ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. దేశంలో ఇలా పర్యావరణ కెప్టెన్‌ను విద్యా సంస్థల్లో నియ మించడం అత్యంత అరుదని, సింగరేణి కాలరీస్ పర్యావరణహిత చర్యల్లో భాగంగా పిల్లల్లో పర్యావరణ స్పృహను కల్పించడం త ద్వారా వారి తల్లిదండ్రుల ఆలోచన దృక్పథంలో మార్పును తీసుకోచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సింగరేణి విద్యాసంస్థల వారు పర్యా వరణం పై స్పూర్తిదాయకంగా వివ రించేందుకు పర్యావరణ సంస్థలైన డబ్ల్యు డబ్ల్యూ ఎఫ్ బర్డ్ వాచర్స్, తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖల నుండి సమాచారిన్ని బోధనాంశాలు సేకరించి సిలబస్‌ను రూపొందింస్తున్నారని తెలిపారు. ప్రతి వారం ఏదో ఒక పర్యావరణహిత కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. వీటిలో క్విజ్, వ్యాసరచన కార్యక్రమాలు, విద్యా ర్థులకు పర్యావరణ పర్య టనలు, పర్యావరణ సంబంధించిన ముఖ్య దినాలను విద్యా సంస్థల్లో ఉత్స వాలు నిర్వ హించడం విద్యాసంస్థల్లో ప్లాస్టిక్ సంపూర్ణ నిషేధం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలి పారు. సింగరేణి సంస్థ ఇప్పటికే పర్యా వరణహితంగా మైనింగ్ నిర్వహిస్తుందని, సింగరేణి వ్యాప్తంగా ఆరు కోట్లకు పైగా మొక్కలు ఆనటడంతో ఈ ప్రాంతం మొత్తం పచ్చదనంతో కళకళ లాడుతుందన్నారు

# ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

మంచిర్యాల, ప్రభాతవార్త

ఆదివారం రోజు మంచిర్యాల పట్టణంలోని సురభి కాంప్లెక్స్‌లో శ్రీహర్ష జూనియర్ కాలేజ్ 2003-2005 సిఈసి స్టూడెంట్స్ ఆధ్వర్యంలో 20 సంవత్స రాల తర్వాత ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్నేహితుల దినోత్స వం సందర్భంగా జరుపుకోవడం చాలా




సంతోషకరమని శ్రీహర్ష జూనియర్ కళాశాల అధినేత పల్లె భూమేష్ అన్నారు. అలనాటి బ్యాచ్ ఈ రోజు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. అనంతరం పల్లె భూమేష్‌ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులను సత్యం, పివి రావు, రమేష్ ఘనంగా సన్మానించడం జరిగింది. అలనాటి విద్యార్థులు ఆత్రం అరుణ్ కుమార్, సిహెచ్ మురళి, సురేష్, రఫీ, శ్రీనివాస్, కిరణ్ రావు, అవంతి, ఏ.శ్రీనివాస్ సుమారు 55 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# వరదతో కొట్టుకుపోయిన భూములకు నష్టపరిహారం ఇవ్వాలి

## - మాజీ ఎంపీ రాథోడ్ రమేష్

పెంబి, ప్రభాతవార్త :



కడెం ప్రాజెక్టుపై పాలకుల నిర్లక్ష్యంతో కడెం ప్రాజెక్టుపై ఆధారపడి ఉన్న రైతులకు శాపంగా మారిందని ఆదిలాబాద్ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పెంబి మండలంలో ఇటీవల వరదలకు కొట్టుకుపోయిన భూములను రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వ నుంచి పెంబి పరిసరాల్లోని రైతులు వారి భూముల్లో పంటలు పండిస్తున్నారని, పక్కనే కడెం వాగు ప్రవహిస్తున్న ఇంతకుముందు భూములకు నష్టం జరుగలేదన్నారు. అయితే 4 ఏళ్లుగా కడెం ప్రాజెక్టు గేట్లు రిపేర్ చేయకపోవడం, అధికారుల నిర్లక్ష్యంతో కడెం ప్రాజెక్టు పైన ఉన్న భూములు వరదలకు కొట్టుకుపోతున్నాయని అన్నారు. ఇంత జరుగుతున్నా పాలకులకు చీమకుట్టినట్లయినా లేదని వాపోయారు. నాలుగేళ్లుగా ఇలా జరుగుతున్నా నష్టపరిహారం అందించిన నాధుడే కరువయ్యారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి కడెం ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేయించి ప్రాజెక్టుపై ఆధారపడి ఉన్న రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తులాల సదాశివ్, మాజీ ఎంపిపి రామేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఐదు వెంకటేష్, ఎయ్యి నాగరాజు, వెంకటి, బొజ్జ గంగన్న, బొజ్జ రమేష్, కూన భీమేష్, మాజీ సర్పంచ్ షిండే సదాశివ్, మహేంధర్, మాజీ ఎంపిటిసి రాంసింగ్, ప్రకాష్, సత్తెనపల్లి శక్తి కేంద్ర ఇంచార్జి రాథోడ్ శైలేంధర్, కైలాష్, పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

# బాసర సరస్వతి ఆలయంలో భక్తుల రద్దీ

ముధోల్, ప్రభాతవార్త :



బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ఆదివారం రోజు భక్తుల రద్దీ నెలకొంది. అధికమాసం, సెలవుదినం కావడంతో భక్తులు ఉదయం నుంచి పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. తమ చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తులకు అసౌకర్యం కలుగకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణం సరస్వతి నమోనమ: నామస్మరణతో మారుమ్రోగింది.

# కడెం మండలంలో జయశంకర్ జయంతి ఉత్సవాలు

కడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రం కోసం నిర్వ హించిన ఉద్యమానికి ప్రతీ రూపమే ప్రొఫెసర్ జయశంకర్ అని కాంగ్రెస్ పార్టీ కడెం మండల అధ్య క్షుడు మల్లేష్ అన్నారు. కడెం మం డల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు ఉద్యమ స్ఫూర్తి రగిలించిన మహనీయుడు జయశంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాదవ్ సునీల్, సర్పంచ్, మైనార్టీ మండల అధ్యక్షుడు బబ్లూ, మండల నాయకులు వాజిద్‌ఖాన్, భూషణం, షేక్ రఫీక్, టి.రమేష్, సోఫియాన్, చాంద్‌ఫాషా, రవిగౌడ్, మాజిద్‌ఖాన్, ఇతరులు పాల్గొన్నారు.